VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

విశాలాంధ్ర

సంపుటి 20 సంచిక 25 | విజయవాడ 3-5-1970 ఆదివారం | 8 పేజీలు 15 పై.

పి. డి. చట్టాన్ని సవరించే యోచన

న్యూఢిల్లీ, మే 2

నక్సలైట్ కార్యకలాపాలు దృష్టిలో పెట్టుకుని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని సవరించడానికి కేంద్రం యోచిస్తున్నది.

ప్రస్తుతం, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం విధ్వంసకర కార్యకలాపాలను అరికట్టేందుకు మాత్రమే ఉద్దేశించబడింది.

కాంబోడియాలో సైనిక జోక్యానికి అమెరికన్ విద్యార్థుల నిరసన

పెక్కు విశ్వవిద్యాలయాల్లో అసమ్మతి ప్రదర్శనలు, సమ్మెలు

న్యూయార్క్, మే 2

కాంబోడియాలో అమెరికా సైనిక దళాల ప్రవేశాన్ని గర్హిస్తూ అమెరికాలోని న్యూయార్క్, మేరీలాండ్, వాషింగ్టన్, ఓరిగాన్, హోబార్ట్, సిన్‌వాఇలే, ఓహియో, ప్రిన్స్‌టన్ ప్రాంతాలలో కళాశాలల విద్యార్థులు వేలాది మంది కోపోద్రిక్తులై నిరసన ప్రదర్శనలను జరిపారు. కొన్నిచోట్ల సైన్యాలు రావించబడ్డాయి.

కాంబోడియాలోకి అమెరికా సైన్యాల ప్రవేశం, అమెరికాలోని విద్యార్థులలోనూ కోపోద్రిక్తులు చేసింది. ఉవ్వెత్తున దేశమంతటా అన్ని రాష్ట్రాలలోను పలువిధ కళాశాలల్లో విద్యార్థులు ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలు పెద్ద ఎత్తున జరిపి తమ ఆగ్రహాన్ని ప్రకటించారు.

మేరీలాండ్ కాలేజీ పార్క్‌లోకి జాతీయ గార్డులను రప్పించారు.

మేరీలాండ్ విశ్వవిద్యాలయంలో పోలీసులకు విద్యార్థులకు ఘర్షణ జరిగింది. 15 వందల మంది విద్యార్థులు వైమానిక సైనిక దళాలకు శిక్షణనిచ్చే తరగతుల భవనాలను నాశనం చేశారు.

వాషింగ్టన్‌లో

వాషింగ్టన్‌లో, వియత్నాంలో యుద్ధం ముగియాలని డిమాండ్‌పై ఆందోళన జరిపే విద్యార్థి ప్రతినిధుల కమిటీ కాంబోడియాలో అమెరికా సైన్యాల ప్రవేశాన్ని నిరసిస్తూ ఆందోళన ప్రదర్శనలు జరపాల్సిందిగా పిలుపునిచ్చింది.

ఓరిగాన్‌లో

ఓరిగాన్ రాష్ట్రంలోని హోబార్ట్ కళాశాలలో కోపోద్రిక్తులైన విద్యార్థులు బాంబులు వేశారు.

న్యూయార్క్‌లోని సిన్‌సిన్నాతి, ఒకియో, షినెక్టిడీలలో విద్యార్థులు రోడ్లకు అడ్డంగా బైఠాయించి రాకపోకలకు అటంకం కల్పించారు.

ప్రిన్స్‌టన్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్లాసులను వదలివేసి న్యూజెర్సీ ఆవరణలో సమావేశమై దేశ వ్యాపితంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శనను నిర్వహించాలని పిలుపు నిచ్చారు.

వ్యోమగామి షిర్రా కుమారుడు 18 సంవత్సరాల వాల్టర్ షిర్రా నిన్న ఉదయం జరిగిన ప్రదర్శనలో గాయపడ్డాడు.

ఈ ప్రదర్శనలో 4 వేల మంది పాల్గొన్నారు. స్టాండర్డు విశ్వ విద్యాలయంకు జరుగ వలసిన క్లాసులు కూడా జరిగాయి.

అమెరికాలో సెనెట్ సభ్యుల తీవ్ర వ్యతిరేకత

వాషింగ్టన్, మే 2

కాంబోడి[illegible] అమెరికా సైన్యాలను పంపటంలో [illegible]న్ తీ[illegible] పెద్ద యుద్ధ విస్తరణ అని సెనెట్‌లో వివిధ సంబంధాల కమిటీ అధ్యక్షులు విలియం ఫుల్ బ్రైట్ వ్యాఖ్యానించారు. యుద్ధాన్ని ముగించవలసిన అమెరికా ప్రణాళికలకు ఈ చర్య అనుగుణంగా లేదని, ఇది యుద్ధ విధానాన్నే సూచిస్తుంది అని ఆయన అన్నారు అమెరికా మాజీ ఉపాధ్యక్షుడు హంఫ్రీ ఇదే విధమైన అభిప్రాయాలు ప్రకటించారు.

ఇది అమెరికాకు చాలా విచారకరమైన దినం" అని ఆయన అన్నారు.

నిక్సన్ యుద్ధ విధానాన్ని మారుస్తున్నట్టు విదేశ కార్య మంత్రి రోజర్స్ గత సోమవారం విదేశాంగ వ్యవహారాల కమిటీలో తూనన ప్రాయంగా తెలిసినట్లు ఆయన వివేచకులు బట్టి తెలుస్తున్నది.

సెనెట్ రిపబ్లికన్ నాయకులు హ్యూస్కాట్ కాంబోడియాకు అమెరికా సైన్యాలు వెళ్ళటాన్ని తాను అవస్యంచుకుంటానని యిటీవల అన్నారు.

కాన్సర్వేటివ్‌లో కొందరు నిక్సన్ విధానాన్ని సమర్థించారు.

ఓకియాకు చెందిన డెమొక్రాట్ ప్రాంక్ చర్చ్ ఇది దాలాగొడవలకు దారితీస్తుందని అన్నారు

అమెరికన్ సైన్యాలు చైనా సరిహద్దుల్లోకి వెళ్ళే పరిస్థితి ఏర్పడవచ్చు అన్నారు.

నిక్సన్ వియత్నాం విధానాన్ని సమర్థిస్తూ సెనేటర్ క్యూనర్ కాంబోడియాలోకి సైన్యాలను పంపటం మాత్రం మంచిది కాదని అభిప్రాయ పడ్డారు.

యుద్ధ వ్యతిరేకి థార్లెస్ గుడెర్ మాట్లాడుతూ కాంగ్రెసుకు అధ్యక్షునికి మధ్య దీనితో దూరం ఏర్పడుతుందని అన్నారు.

అగ్నేయాసియా నుండి అమెరికా దళాలు ఉపసంహరించేందుకుగాను నిధులను కూడ బెట్టాలని పత్రికి చేసిన వారిలో ఈయన ఒకరు.

అయితే సెనేట్‌లో రిపబ్లికన్ ఉపనాయకుడు గ్రిఫిన్, ప్రతిపక్ష నేత రిపబ్లికన్ నాయకుడు పోర్టర్లు మాత్రం కాంబోడియాపై దాడికి సంబంధించి నిక్సన్ విధానాన్ని మెచ్చుకున్నారు.

గుజరాత్ శాసనసభ వాయిదాపై హైకోర్టు తీర్పు

అహమ్మదాబాద్, మే 2

గుజరాత్ రాష్ట్ర శాసనసభను మార్చి 28 న నిరవధికంగా వాయిదా వేయటంపై వచ్చిన పిటిషన్‌ను అహమ్మదాబాద్ హైకోర్టు నేడు కొట్టివేసింది.

శాసన సభను వాయిదా వేయటకు శాసన సభకుగూడ అధికారం వుందని, ప్రత్యేకించి స్పీకరుకు ఒక్కరికే లేదని ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఏ యన్ భగవతి చెప్పారు

సుప్రీంకోర్టుకు యీ కేసును నివేదించుటకు పిటిషనర్లకు హైకోర్టు అనుమతి యిచ్చింది.

లాక్ అధిక్యత

బెంగుళూరు, మే 2

భారత, ఆస్ట్రేలియాల మధ్య నేడిక్కడ ప్రారంభమయిన డేవిస్‌కప్ టెనిస్ పోటీలో ప్రేమ్‌జిత్‌లాల్ కొంత అధిక్యతను సంపాదించాడు.

29 సంవత్సరాల ప్రేమ్‌జిత్‌లాల్ రఫెల్స్ మధ్య నేడు పోటీ ప్రారంభమయింది

ప్రేమ్‌జిత్‌లాల్ 6.2 స్కోరుతో మొదటి సెట్‌ను గెల్చుకున్నాడు,

6.3 స్కోరుతో రఫెల్స్ రెండవ సెట్టును గెల్చుకున్నాడు

మూడవ సెట్టులో లాల్ 4 3 స్కోరుతో అధిక్యతను సంపాదించిన సమయంలో వర్షం ప్రారంభమైంది అట నేటికి నిలిపివేయబడింది.

స్వాతంత్ర్యోద్యమాలకు సోవియట్ అండదండలు

మే దినోత్సవ సభలో బ్రెజ్నెవ్ ప్రకటన

మాస్కో, మే 1

"వియత్నాం వీరోచిత దేశభక్తులతోనూ, అరబ్ దేశాల ప్రజలతోనూ, తమ స్వేచ్ఛను, జాతీయ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొంటున్న వారందరితోనూ తమ దేశం సంఘీభావంగా ఉంటుంది"ని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ నేడిక్కడ మే దినోత్సవం సందర్భంగా ప్రకటించారు

లెనిన్ మ్యూజియం ఆగ్రభాగం నుండి బ్రెజ్నెవ్ ప్రకటన వెలువడగా ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

శాంతి పేహాలను, అంతర్జాతీయ సూత్రాల సాధనకొరకు, సామ్యవాదానికి, యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో అత్యుదాత్త కర్తవ్యాన్ని సమీకరించడానికి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, యావత్తు సోవియట్ ప్రజ పూనుకుంటుందని బ్రెజ్నెవ్ తెలిపారు.

ప్రతి సోషలిస్టు దేశంలోనూ నూతన సామాజిక విధానానికి కలివత్తిత్తు విజయాలు సిద్ధించాలంటే సోషలిస్టు ఐక్యత తప్పనిసరిగా అవసరమని ఆయన అన్నారు

బ్రెజ్నెవ్ ప్రకటన సోవియట్ అధ్యక్షులు

(మిగతా 2 వ పేజీలో)

అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి అధ్యక్షత వహించారు.

ఏ పి టి.యు సి ఉపాధ్యక్షులు శ్రీ ఏ. రాములు. పెక్కు మంది స్థానిక ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రసంగించారు.

వరంగల్‌లో

వరంగల్‌లోని వివిధ ట్రేడ్‌యూనియన్ల ఆధ్వర్యాన ఇక్కడ వార్టీ కార్యాలయంవద్ద జరిగిన మే దినోత్సవంలో జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కొండపల్లి గోపాలరావు ఆరుణపతాకావిష్కరణ గావించారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ గోపాలరావు మేడేప్రాముఖ్యత వివరించారు.

జిల్లా కిసాన్ నాయకులు శ్రీ ఎస్. మోహనరావు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కాళిదాసు ట్రేడ్ వర్కర్ల యూనియన్ కార్యదర్శి శ్రీ ఉప్పలయ్య, శ్రీయుతులు టూర్యారావులు, రామచందర్ ప్రభృతులు ప్రసంగించారు. వరంగల్ ఇండస్ట్రియల్ కాలనీ కార్మికులు, పార్టీ కార్యకర్తలు ఉదయం ఉత్సవాలు జరుపుకున్నారు కాజీపేట్‌లో కార్మికుల ఉత్సవంలో శ్రీ జడికల కృష్ణమూర్తి పతాకావిష్కరణ గావించారు.

కొత్తగూడెంలో

కొత్తగూడెం మే 2

కొత్తగూడెం బొగ్గు గనులలో తదితర కార్మికులు నిన్న మే దినోత్సవాలు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. యూనియన్ కార్యాలయ ఆవరణలోను, బస్తీలలో జెండాలోని ఒకటి, రెండవ ఏరియాలలోను ఎ ఐ టి.యు.సి. అధ్యక్షులు శ్రీ జోశ్యభట్ల అరుణ పతాకాలను ఆవిష్కరించారు

కార్మికవర్గ పోరాటాల చరిత్రను, సామ్యవాదులను, గుత్తపెట్టుబడిదారులకు వ్యతిరేకంగా జరిగిన, జరుగుతున్న పోరాటాలను ఆయన వివరించారు.

ప్రస్తుత పరిస్థితులలో కార్మికవర్గ ఐక్యత ప్రాధాన్యతను ఆయన ఉద్ఘాటించారు.

మే దినోత్సవం సందర్భంగా పలు చోట్ల చిన్న పిల్లలకు మిఠాయిలు పంచారు. సాయంత్రం బహిరంగ సభలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఎల్లెందులో

ఎల్లెందు బొగ్గు గనులలో కార్మికులు మే దినోత్సవాలను బ్రహ్మాండంగా జరుపుకున్నారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొమరయ్య కొత్తగా నిర్మించిన యూనియన్ కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. అంతకు ముందు ఆయన అరుణపతాకం ఆవిష్కరించారు. మే దే ప్రాముఖ్యతపై ప్రసంగించారు.

గుంటూరులో మే దినోత్సవ వేడుకలు

బ్రహ్మాండమైన శ్రామిక జనావళి పూరేగింపు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, మే 2

ఇటీవలే ఎ. ఐ. టి. యు. సి. జాతీయ మహాసభలు జరుపుకున్న గుంటూరు పట్టణంలో ఈ ఏడు మేడే ఉత్సవాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. వేల వేలుగా అరుణపతాకాలు, అరుణ తోరణాలు విరిసిల్లాయి.

పట్టణ కమ్యూనిస్టు సమితి, ట్రేడ్ ఐ.ఎన్.టి.యు.సి. వర్కర్స్ యూనియన్ కార్యాలయాలపై అరుణపతాకాలు ఆవిష్కరించారు. పట్టణ పౌరుకు కార్మిక సంఘం. టి. ఐ టి, యు సి లేబర్ యూనియన్, వైద్యోద్యోగుల సంఘం. జూట్ వర్కర్స్ యూనియన్ కార్యాలయాలపై అరుణ పతాకాలు ఎగురవేశారు. నంగడిగుంట, మంగళగిరి రోడ్, కంకరకుంట, అనందీర్థ అగ్రహారం, జూట్ మిల్ ప్రాంతం కాలనీ, దాచేపిటంలో అరుణతోరణాలతో అలంకరించారు.

బ్రహ్మాండమైన ఊరేగింపు

నగరంలో ఊరేగింపు సందోహం మధ్యాహ్నమే ప్రారంభమైంది

మింటమండుతూన్న ఎండను లక్ష్యపెట్టక వేలవేల కార్మిక జనసందోహం నగరం నలుమూలల నుండి ఊరేగింపులుగా జయభేరి జిన్నాటవర్ వద్ద చేరేటప్పటికి దాదాపు రెండు గంటలపాటు ట్రాఫిక్ దిగ్బంధమైంది

మంగళగిరిరోడ్ పొగాకు కంపెనీలు అగ్రికార్, నవభారత్, గోల్డెన్, పోలిసెట్టి సోమసుందరం, సులేమాన్‌ఖాన్, జనరల్ ట్రేడింగ్స్, ఈస్టిండియా, జయలక్ష్మి, శ్రీ లక్ష్మి, కె. ఎస్. ఎస్. ఎస్సీ, కొల్లా తిరుపతి రాయుడు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, దొమ్మేటి పూర్ణయ్య ఎ.ఎస్ కృష్ణకాంపనీల కార్మికులు ఇండ్లపై అరుణ పతాకాలు, తప్పెట్లు, డ్యాండ్ మేళాలు, సాముగరిడీ ప్రదర్శనలతో దిక్కులు పిక్కటిల్లే విన్యాసాలతో ఒక ప్రవాహంలా జయభేరి.

సంగడిగుంట నుండి తూర్పు జడమర కమ్యూనిస్టు శాఖల మరో కార్మిక సంఘం, దూది కంపెనీ, కార్మికులూ మోతీలాల్ హరిప్రసాద్ నివ్వింది కార్మికుల సంఘం, చాకలిగుంట ప్రాంత కమ్యూనిస్టులూ ప్రభలు, మేళాలతో జయభేరి.

మున్సిపల్ కార్మికులు మరోక వేపునుండి పెంపుదలకు పాలా అవసరం గాబట్టి వాటిని సంపద వస్తువులుగా పూర్తిగా మిరహాయించడం జరిగిందని ఎద్దాని అన్నారు

బెలివిజన్ సెట్లపై ఎక్సైజు సుంకం తగ్గింపు

బెలివిజన్ సెట్లపై ఎక్సైజ్ సుంకం 20 శాతం నుండి 10 శాతానికి తగ్గించబడింది

పరోక్ష పన్నులలో మార్పులు

ఆదు వర్గీకరణ రంగంలో ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని తొలగించే ఉద్దేశ్యంతోనే పరోక్ష పన్నులలో మార్పులు గావిస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు.

కళాత్మకమైన పిల్లల వస్త్రాలకు సంబంధించి టారిఫ్ విలువల నిర్ణయ విధానం ప్రతిపాదించబడింది. తదనుగుణ మీటర్ స్టాట్‌కు ఎక్సైజ్ సుంకం 2½ నుండి 3 రూపాయలకు పెంచబడుతుంది.

విద్యార్థులు ఉపయోగించే జామిట్రీ బాక్సులు, రంగులపెట్టెను వాటిని తయారు చేసినవి లేదా గుడ పరిశ్రమలు ఏవైనాసరే వాటినిఎక్సైజ్ సుంకం నుండి మినహాయిస్తారు.

తేయాకుపై సుంకం తగ్గింపు

కిలో 5 రూపాయలకు మించకుండా అమ్మబడే తేయాకుపై ఎక్సైజ్ సుంకాన్ని కిలోకు 70 పైసలకు పరిమితి విధించారు.

ఈ తగ్గింపువల్ల చిన్న తరహా తేయాకు తోటలకు లాభం కలుగుతుంది.

వి. పి. పి. రేట్ల తగ్గింపు

10 రూపాయల విలువైన పుస్తకాలను వి. పి. పిలో పంపేందుకు చార్జీని 10 పైస

(మిగతా 7వ పేజీలో)

తేయాకు, తదితరాలపై ఎక్సైజ్ సుంకం తగ్గింపు

లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లు ప్రతిపాదిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, మే 2

తేయాకు తదితరాలపైనా, లఘుపరిశ్రమల ఉత్పత్తులపైన ఎక్సైజ్ సుంకాలను తగ్గిస్తూ పన్నుల విధానంలో కొద్దిపాటి మార్పులుచేస్తూ ఫైనాన్స్ బిల్లును నిన్న లోక్‌సభలో ప్రధాని శ్రీమతి గాంధీ ప్రతిపాదించారు.

ఇందువల్ల ప్రభుత్వాదాయం రు. 1 కోటి 80 లక్షలు తగ్గుతుంది.

సంవత్సరానికి 3 వేల రూపాయల ఆదాయంచేసే పెట్టుబడి సంస్థలను వస్తువులను మినహాయించ బడింది. బిల్లులో మార్పువల్ల బడ్జెట్ రూపం ఏమీ దెబ్బతినదని ప్రధాని చెప్పారు.

ప్రభుత్వ ఆర్థిక సంస్థలకు, ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థలో వేసిన డిపాజిట్‌లను పెట్టుబడిగానే భావించి వాటిపై ఆదాయం పన్ను మినహాయించటానికి ప్రతిపాదించారు.

క్షేత్ర గృహాలు వ్యవసాయ ఉత్పత్తుల

విద్యార్థి హత్య

కలకత్తా, మే 2

కలకత్తాలోని జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం ఆవరణలో ఇంజనీరింగ్ విద్యార్థి ఒకరు హత్య చేయబడ్డారు

ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ఈ విద్యార్థి శ్రీ మనిక్ దాస్ మహాపాత్ర హాస్టల్‌లో ఉండగా ఒక గుంపు జనం ఆవరణలోకి ప్రవేశించి బాంబులు కర్రలతో దాడి చేసి ఆ విద్యార్థిని దుంపారని పోలీసు వర్గాలు తెలుపుతున్నాయి.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే. 2

విజయవాడలో ఈ రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు రికార్డయిన అత్యధిక ఉష్ణోగ్రత 102.9° ఫారన్ హీట్ వుంది.

తెనాలిలో బ్రహ్మాండమైన ప్రదర్శన

తెనాలి, మే 1

మే దినోత్సవ సందర్భంగా తెనాలి పురవీధులలో నేడు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది

దాదాపు 15 వందల మంది పాల్గొన్న యీ ప్రదర్శనలో లెనిన్ చిత్రపటాన్ని ఊరేగించారు. దళాలు, విచిత్ర వేషాలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలు అయ్యాయి. వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు యీ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

అనంతరం జరిగిన బహిరంగసభకు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ లోకం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. విశాలాంధ్ర సంపాదకులు శ్రీ వేమూరి కృష్ణ ప్రసంగించారు.

శ్రీ గౌడ్ ఉద్ఘాటన

హైదరాబాదు, మే 1

సామ్రాజ్యవాదుల కబంధ హస్తాలనుంచి సకల మానవాళిని సంరక్షించుటకు శ్రామికవర్గం అంతా ఒకే త్రాటిపై నిలబడవలసిన అవస్యకత ఎంతైన గలదని ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ బహదూర్‌గౌడ్ నేడిక్కడ ఉద్ఘాటించారు

కీ॥ శే॥ యన్. సత్యనారాయణ

యింటివద్ద మే దినోత్సవ సందర్భంగా సమావేశమైన కార్మికుల నుద్దేశించి ఆయన ప్రసంగించారు.

మే దినోత్సవాన్ని కామ్రేడ్ సత్యనారాయణరెడ్డి ప్రభృతులు కార్మికులు జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పార్థసారథి అధ్యక్షత వహించారు. పట్టణంలోని దాదాపు అన్ని వర్గాల మలకుచెందిన కార్మికులు యీ సభకు హాజరయ్యారు.

మే దినోత్సవ చరిత్రను గూర్చి శ్రీ గౌడ్ ప్రసంగిస్తూ 1930 లో ప్రప్రథమంగా భారత దేశంలో మే దినోత్సవం జరపబడిందన్నారు. అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రస్తుత అధ్యక్షులైన శ్రీ మిరాజ్‌కర్ నాయకత్వాన ఈ ఉత్సవం జరపబడిందన్నారు. కార్మికుల పోరాటం జయప్రదం కావటానికి ఐక్యత, పోరాటం పునాదికార్యని అన్నారు. పేటిపలికమే ప్రపంచం యావత్తూ కార్మిక వర్గం విజయాలను సాధిస్తున్నదన్నారు.

శ్రీ గౌడ్ ప్రసంగించక ముందు శ్రీ మిరాజ్ సూపీ మాట్లాడారు.

సత్యన్నారాయణరెడ్డికి అంకిత మిచ్చిన తన కవితను శ్రీ సూపీ చదవటంతో సభ ముగిసింది.

కరీంనగర్‌లో

కరీంనగర్‌లో మే దినోత్సవ సందర్భంగా బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది

కరీంనగర్ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన యీ బహిరంగసభ జరిగింది.

ఏ పి టి యు సి. నాయకులు శ్రీ పి. నాగేశ్వరరావు ఆర్. టి సి బ్రాంచి కార్యదర్శి శ్రీ జె. ఆశీర్వాదం, హైదేవ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీవి. సిద్ధారాం. ఏ ఆండ్ టి ఎంప్లాయీస్ యూనియన్ కన్వీనర్ శ్రీ రంగయ్య. టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ దర్మారెడ్డి యీ బహిరంగ సభలో ప్రసంగించారు,

రెండు నిమిషాలు మౌనం పాటించుట ద్వారా సత్యనారాయణ రెడ్డికి జోహార్లు అర్పించటంతో సభ ముగిసింది.

కల్యాణ ఖని

కల్యాణఖనిలో మే దినోత్సవ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది, శ్రీ బి. కొమరయ్య అధ్యక్షత వహించారు.

యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ బి గంగారామ్, కార్యదర్శి శ్రీ కుమారస్వామి శివకిరణ్‌సభ కార్యదర్శి శ్రీ పి. నరసయ్యలు ప్రసంగించారు.

బెల్లంపల్లి

మే దినోత్సవ సందర్భంగా లక్ష్మిపేట అసిఫాబాద్ తాలూకాలకు చెందిన భూమిలేని గిరిజనులు బెల్లంపల్లి లో పెద్ద ప్రదర్శన జరిపారు. జిల్లా కిసాన్ సభ నాయకులు శ్రీ పి. నరసయ్య యీ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

గత సంవత్సరం బంజరు భూములను ఆక్రమించిన వారికి పట్టాలివ్వాలని, వారు ఒక మెమోరాండాన్ని డివిజన్ ఫారెస్టు అధికారుకు సమర్పించారు ఆక్రమించబడ్డ అటవీ ప్రాంత భూములకు గూడా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.

కర్నూల్‌లో

మే దినోత్సవం సందర్భంగా కర్నూలు పురవీధులలో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. జిల్లా లేబరు యూనియన్, జిల్లా స్టాఫ్ యూనియన్, ప్రభుత్వ ప్రెస్ కార్మికుల యూనియన్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌కు చెందిన కార్మికులు యీ ప్రదర్శనలో పాల్గొన్నారు.

సాయంత్రం జరిగిన బహిరంగ సభకు ప్రభుత్వ ప్రెస్ వర్కర్స్ యూనియన్ మరోపైపునుండి నగరంపాలెం ఎన్. టి ఊరేగింపుగా వచ్చి కలిశారు.

ఎన్నికల్లో యితర పార్టీల సహకారం

—ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మే 2

కాంగ్రెసుపార్టీ విధానాలను అంగీకరించే యితరపార్టీలు, వ్యక్తుల సహకారాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ తీసుకుంటుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు.

గుజరాత్ రాష్ట్ర 10 వ వార్షికోత్సవం సందర్భంగా జైహింద్, గుజరాత్ హెరాల్డ్ పత్రికలకు యిచ్చిన ఇంటర్వ్యూలో ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఈ విషయం చెప్పారు.

1972 సార్వత్రిక ఎన్నికలకు ముందు సిండికేట్ జనసంఘం, స్వతంత్ర పార్టీల లక్ష్య సంఘటన ఏర్పడవచ్చునని భావిస్తున్నదనీ ఆ సంఘటనను కాంగ్రెస్ పార్టీ యే విధంగా యెదుర్కొనగలదని విలేకరులు ప్రశ్నించారు.

ఆమె యిలా అన్నారు

"ఈ త్రికక్షకూటమి ఏర్పాటు చేయడానికి చాలా కాలంగా కృషిచేస్తున్నారు. మాతో యిదివరకు పనిచేసిన సహకరులు దీనికి అధ్యక్షులు. కాంగ్రెసు పార్టీలో ప్రస్తుత చీలికకు ప్రధాన కారణం యిది.

నేను యిదివరకు చెప్పిందే యిప్పుడు ధృవీకరించబడుతున్నది. ఈ కూటమి ని యెదుర్కోగల బలం మాకుంది. పోటీగా మరో కూటమి ఏర్పాటుచేయాలని మేము అనుకోవడంలేదు. మా విధానాలు అంగీకరించే యితరపార్టీల వ్యక్తుల సహకారాన్ని తీసుకోవడం మాకు సంతోషమే.

హైద్రాబాద్‌లో బాష్పవాయువు ప్రయోగం

—లా కాలేజీ వద్ద

హైదరాబాదు, మే 2

లా కాలేజీ సమీపంలో దౌర్జన్య దర్శకులు పాల్పడ్డ తెలంగాణా ఆందోళనా కారులను చదరగొట్టేందుకు బాష్పవాయువు ప్రయోగించారని అబిడ్స్ పోలీసు స్టేషన్ అధికారులు తెలియచేశారు.

అబిడ్స్ సెంటరువద్ద సత్యాగ్రహం జరిపిన అనంతరం తెలంగాణా ఆందోళనకారులు దౌర్జన్యదర్శకులకు వాల్పడ్డారు. పోలీసులపై రాళ్ళువిసిరారు. కర్రలతో ఏర్పాటుచేయబడ్డ కంచెను నిప్పుపెట్టారు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జీ జరిపి, అనంతరం బాష్పవాయువును ప్రయోగించారు.

అబిడ్స్ సెంటరువద్ద ఆందోళనకారులు పోలీసులతో తలపడడం ఇది రెండవరోజు, సుల్తాన్‌బజార్‌లోని సెంట్రల్‌బ్యాంకు సమీపంలో ఆందోళనకారులు ఆర్.టి.సి.బస్సుపై రాళ్ళు విసరగా ముగ్గురు ప్రయాణీకులు గాయపడ్డారు.

సుధాకరరావు, రాజారావుల అరెస్టు

హైదరాబాద్ మే 2

ప్రత్యేక తెలంగాణా కోసం డిమాండుచేస్తూ, రాష్ట్ర సచివాలయం వద్ద పికెటింగ్ జరిపిన జనసమూహంలో సత్యనారాయణ శ్రీ జి. ఎ. సురాకరరావు, శాసన

(మిగతా 2 వ పేజీలో)

మన రాజకీయాలు

స్వాతంత్ర్యానికి, తటస్థతకు పెరుగుతున్న ప్రమాదం

భూకక్ష్యలోకి చైనా ఉపగ్రహాన్ని ప్రయోగించటంతో భారత దేశంలో ఒక గగ్గోలు ప్రారంభమైంది. మనం కూడా పోటీపడి అణుబాంబులు తయారీ, ఉపగ్రహాల ప్రయోగం, రాకెట్లనిర్మాణంలోకి అడుగు పెట్టాలని.

అణుశక్తి శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలనేది మన మౌలిక విధానం. దానికి తూట్లుపొడవటమే ఈ ఆందోళన లక్ష్యం.

బలే దేశ రక్షణ సంగతేమిటి? చైనా మన పట్ల శత్రుత్వం వహిస్తున్న దేశంగదా! అణుబాంబులను చైనా ఇదివరకే తయారు చేసింది. ఇపుడు 173 కిలో గ్రాముల బరువుగల ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. అవసరమైతే అణుబాంబులను సైతం ఉపగ్రహాల్‌ద్వారా శత్రుదేశాలపై ప్రయోగించే శక్తి సంపాదించి నట్లేకదా?

కాని ఇదంతా విశేషమే కాని ఇట్టి ఉపగ్రహ ప్రయోగ శక్తిగల దేశాలు ఇంతకుముందే నాలుగున్నాయి. రష్యా, అమెరికా, ఫ్రాన్సు, జపాన్‌లు. చైనా బదోది. ఇందులో జపాన్ మినహా మిగతా అన్నిటికీ అణుబాంబులు ఉన్నాయి.

అణుబాంబును తయారుచేయటం,

అణుబాంబు పోటీ ఎందుకు?

ఉపగ్రహ ప్రయోగశక్తి సంపాదించటం ఒక వంతు. వాటిని ప్రయోగించటం మరొక వంతు. ఇంతవరకు అణుబాంబు ప్రయోగం ఒకేఒకసారి 1945 లో జరిగింది. హిరోషిమా, నాగసాకీలపై అమెరికా జరిపిన ఆ బాంబు దాడితో లక్షలాది జపాన్ పౌరులు మరణించారు. జపాన్ ఓటమిని అంగీకరించింది.

అప్పటికి అమెరికా ఒక్కటే అణుబాంబులు కలిగినదేశం. రష్యాకూడా ఆ తరువాతనే అణుబాంబులతయారుచేయసాగింది.

ఇతరు లెవరికీ అణుబాంబులు లేనప్పుడు బాంబును ప్రయోగించటం తేలికే అయిదారు అగ్ర రాజ్యాలకు ఆ శక్తి ఉన్నప్పుడు, ఏ ఒక్క రాజ్యమైనా తెగించి ఈ దాడులనికి పూనుకోగలదా.

బ్రిటన్‌కు అణుబాంబులున్నాయి. కాని ఉపగ్రహ ప్రయోగం జరపలేదు. బాంబుల తయారీనవికూడా మందగించింది.

జపాన్‌కు అణుబాంబులు లేవు. అణు విధ్వంసానికి గురైన ఏకైక దేశం జపాన్. అణుబాంబు వ్యతిరేక ఆ దేశంలో పెరుగు కాని ఉపగ్రహప్రయోగనైపుణ్యాన్ని జపాన్ రూపొందించింది.

రష్యాఅమెరికాలతోపోటీపడాలని, తూర్పు అగ్ర రాజ్యాలుగా పరిగణనను పొందాలనే కాంక్షతయితో చైనా, ఫ్రాన్సులు ఈ పోటీని ప్రారంభించినవి. ఇందువల్ల దాదాపు మన్నకు దేమిటి?

ఫ్రాన్సు బాగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశం. అయినప్పటికి అణుబాంబుల తయారీకి కోట్ల ధనం వెచ్చించింది. ఆర్థిక ప్రగతి మందగించింది. గత సంవత్సరం అది ఎదుర్కొన్న తీవ్ర నాణెపు కల్లోలాలు చూశాం.

ఆర్థిక పురోగతిలో తమకంటే వెనుక ఉన్నజర్మనీ ముందుకు పోతున్నదే అని, అనవసర ప్రతిష్టకు కాదు ప్రాకులాడటమేమి టని ఇప్పుడు ఫ్రెంచి రాజకీయ వర్గాలలో ఒక ఆందోళన బయలుదేరింది.

చైనాకు ఇదేపోటీ మన స్తత్వం అవసరించింది. రష్యాను మించిపోవాలనేది ఆ పట్టుదల.

చైనా ఆర్థిక వ్యవస్థ అతి ప్రాథమిక వస్థలో ఉన్నది. ఐతే పెట్టుబడిదారీ రూపాన్యమ్ వ్యవస్థను నిర్మూలించి నందున, ఉన్నది అందరికీ సమంగా పంచి పెట్టే వ్యవస్థను ఏర్పరచినందున ఆకలిబాధకు గురౌతున్న పేద ప్రజలు లేకపోవచ్చు. కాని మొత్తం ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగి, ప్రజల అవసరాలను తీర్చగలిగినపుడే సోషలిజం సుస్థిరమైనట్లు. కనుకనే భారి పరిశ్రమాభివృద్ధికి హెచ్చు ప్రాధాన్య మివ్వవలసిందిగా చైనాకు రష్యా పదేపదే సూచనలు చేసింది. సైనిక ఖర్చులను తగ్గించుకోమన్నది.

ఈ హిత వచనాలేవీ చైనాకు తలకెక్కలేదు. రష్యాతో కొరివైరాన్ని తెచ్చుకున్నది. సోషలిస్టు దేశాలమధ్యనుండి ఖర్చు చేసింది. పొరుగు దేశాలతో గిల్లికజ్జాలు పెట్టుకుంటున్నది. తన ప్రజలను కొత్తతరంగా అర్థాకలితో మాడుస్తూ అణుబాంబుల తయారీకి, ఉపగ్రహాల ప్రయోగానికి కోట్లుఖర్చు చేస్తున్నది. ఇందులోనిం ఎత్తిపు అర్థసీ అమెరికావంటి సామ్రాజ్యవాద దేశాలతో తయారీపొందిన శాస్త్రజ్ఞుల సాయాన్ని పొందుతున్నది.

దేశ రక్షణకు అవసరమా?

పొరుగు దేశాలలోని అభివృద్ధి నిరోధక వర్గాల గగ్గోలుకు ఆస్కారం ఇవ్వటంతప్ప ఈ ఉపగ్రహ ప్రయోగానికి, అణుబాంబుల తయారీకి వేరే ప్రయోజనంలేదు.

కనుక భారతీయులు ఆలోచించుకోవలసిన విషయం ఏమంటే ఈ నిరర్థక పోటీలో మనం కూడా ప్రవేశించాలా? అని.

కూడదు, అనేది దేశక్షేమాన్ని కోరే ప్రతి ఒక్కరూ ఇచ్చేసమాధానం.

సంవత్సరానికి 1500 కోట్ల రూపాయల మేరకు అదనపు ఖర్చు చేస్తే, మరో 10-12 ఏండ్లలో భారతదేశం కూడా అణుబాంబులను తయారు చేయవచ్చు. ఉపగ్రహ ప్రయోగాలు చేయవచ్చు. ఇందువలన మన రక్షణ బడ్జెట్ 5 శాతం పెరుగుతుంది.

ప్రణాళికలు తిరిగి మూలబడతాయి ఆర్థిక సంక్షోభం తీవ్రమౌతుంది.

అమెరికా - రష్యాలలాగా మనం అగ్ర రాజ్యమూ కాదు. ఫ్రాన్సులాగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశమూ కాదు. చైనాలాగా సోషలిస్టు దేశమూ కాదు.

మిశ్రమ ఆర్థిక విధానం పేరుతో, పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మించుకొంటూ, ప్రభుత్వ రంగాన్ని మాత్రం పెంచుకొంటూపోతున్న ఒకేఒకసుగుణంగల దేశంమనది. 1962 లో చైనాతోనూ, 1965 లో పాకిస్తాన్‌లతో ఏర్పడిన యుద్ధాలతోనే మన ప్రణాళికలు మూలపడ్డాయి అణుబాంబు ఉపగ్రహం ప్రయోగాల పోటీలో ప్రవేశిస్తే మరింత ఆర్థిక ఊబిలో దిగబడేమే.

చైనా, పాకిస్తాన్‌లతో మనకున్న అమిత సంబంధాలు ఉండనేఉన్నాయి. ఆ ద్విముఖ దేశరక్షణ పటిష్టం చేసుకోవటం కాని దేశ రక్షకుడు, అణుబాంబు పోటీకి పాల్పడం లేదనేదే ప్రస్తుతాంశం. అణుబాంబు ప్రతిష్ఠా సమస్యేకాని దేశరక్షణ సాధనకాదు.

కత్తికి రెండు వైపుల పదునే

ఈ పోటీలో పాల్గొనాలని గగ్గోలు పెడుతున్నవారు. నిండికడుపు జనసంఘాలు మాత్రమే. వీరు ఇంతటితోఆగవు. చైనా ప్రమాదాన్నెదుర్కొనాలనేపేరుతో, అమెరికా కూడుమీద చేరాలంటారు. ప్రజా స్వామ్య వ్యవస్థస్థానే, నియంతృత్వం కావాలంటారు. ఇదంతా ఒక దీర్ఘకాల పథకంలోభాగం. అణుబాంబు తయారీతో ఆర్థిక సంక్షోభం తీవ్రమైతే అవుతుంది. ప్రజల అసంతృప్తిని ప్రభుత్వంపై తిప్పటానికి వెనుకాడరు. ఈ ద్వంద్వ విధానంలోని కుట్రను ప్రజలు గమనించాలి. వీరి కత్తికి రెండు వైపుల పదునుంది.

దేశ రక్షణను పటిష్టం చేసుకునే పేరుతో అణుబాంబు పోటీలో భారత్ పాల్గొనరాదు. చైనాఉపగ్రహప్రయోగాలులేవిపోవిగాథరాను కలిగించి మన ఆలోచ విధానాన్ని వక్రదారిన పట్టించటానికి చేస్తున్నప్రయత్నాలు మాత్రమే ఈ పోటీలో పాల్గొనేదిలేదని పార్లమెంటులో ఈ సమస్యపై రక్షణమంత్రి స్వరణ్‌సింగ్ చేసిన ప్రకటన సముచితంగా ఉంది.

మన ఆలోచ విధానానికి మరోవైపు నుండి ప్రమాదం ఎదురైనది.

కాంబోడియాలోకి అమెరికా సేనలను ప్రవేశపెట్టడంతో నిక్సన్ యుద్ధ విస్తరణ విధానం తీవ్రమైంది. వియత్నాంనుండి సేనలను ఉపసంహరిస్తున్నట్లు చేసిన ప్రకటనల జూటకం బహిర్గతమైంది. కాంబోడియా కీలుబొమ్మ ప్రభుత్వంనుండి పేరుకుబడా ఆహ్వానం రాకముందే నిక్సన్ సైన్యాలను దింపాడు.

విహనౌకను పనగొట్టి కీలుబొమ్మను గద్దెనెక్కించిందిఅమెరికా కీలుబొమ్మప్రభుత్వంచే వియత్నామీయులపై భూతుకాలను జరిపించింది అమెరికా. ఇప్పుడు తనకు తానై సైన్యాలను ఎంపింది అమెరికా.

నిక్సన్ యుద్ధోన్మాదం

ఆరేడు వారాలలో ఉత్తర వియత్నాం స్థావరాలను ధ్వంసం చేసి, అమెరికా తిరిగి వెనక్కి పోతుందిని వియత్నాంలో అమెరికా సైన్యాలను దింపినప్పుడు అనాడు జాన్సన్ ఇదే మాటఅన్నాడు. ఎనిమిదేండ్లు గడిచినా వియత్నాం నుండి అమెరికా బైటపడలేదు. ఇప్పుడు అదనంగా కాంబోడియా బురదలో నిక్సన్ అడుగుపెడుతున్నాడు. లావోస్ ఎల్లాసోవ్వా పొరుగు ప్రకటన చూస్తే, అమెరికా అదేశంలో కూడా జోక్యం చేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

ఇదే జరిగితే ఆగ్నేయాసియా అంతటా యుద్ధం తీవ్రతరమౌతుంది.

కెనడా, బ్రిటన్ వంటి ప్రాత్యాత్యదేశాలు అమెరికా తన్నను వ్యతిరేకించాయి. అమెరికన్ సెనేటర్లు అధిక సంఖ్యలో నిక్సన్ విధానాలను ఖండిస్తున్నారు. అమెరికా అంతటా యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు తీవ్రమౌతున్నాయి. ఇవి చివరివరకూనే భోరజీలో నిక్సన్ లేదు.

తాను మరొకసారి అధ్యక్ష పదవికి ఎన్నికైనా, కాకపోయినా సరే యుద్ధ విస్తరణ కొనసాగిస్తాడని అర్థమవుతున్నది. ఆగ్నేయాసియాలో కమ్యూనిజం విస్తరణను ఎదుర్కొంటూనే ఆన్సన్ విధానమే నిక్సన్ చేపట్టాడు.

కాంబోడియాలోఅమెరికాజోక్యంభారత్‌కు హెచ్చరిక. అయా దేశాలలోని స్వతంత్ర ప్రజాస్వామ్యాలను పడగొట్టటం,తొత్తులను గద్దెకెక్కించటం, వారి రక్షణకంటూ సైన్యాలను దింపటం అమెరికా విధానం అదిన దేశాల స్వాతంత్ర్యాన్ని హరించి ఆ రాజ్యాలపై పెత్తనం చేసేందుకు అమెరికా ఎత్తుగడ ఇది

అగ్నిపర్వతం బద్దలు కాకతప్పదు

ఆర్థిక సంక్షోభం అమెరికాలో తీవ్రమవుతూ దరించింది. ఎన్నడూలేనంత తక్కువస్థాయికి స్టాక్ మార్కెట్టు ధరలు పడిపోయాయి. బహుశా యుద్ధవ్యయాలను తీవ్రతరం చేయడం ద్వారా తాత్కాలికంగా ఈ సంక్షోభాన్ని అధిగమించవచ్చునని నిక్సన్ అనుకుంటున్నాడు. కాబోలు ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే అగ్నిపర్వత శిఖరంలో ఉన్న అమెరికన్ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైపోయే రోజు ఎంతో దూరం లేదు. యుద్ధ వ్యయాల ద్వారా అమెరికా అంతరంగిక వైరుధ్యాలు మరింత పెరుగుతాయేగాని తగ్గవు

ఒకవైపున కాంబోడియాలో యుద్ధ విస్తరణ సాగిస్తూ మరొక వైపున అణచుకుంటానే భారత ప్రభుత్వ రంగానికి పెద్దతుత్తు సహాయం చేస్తామంటూ అమెరికన్లు ఊరిస్తున్నారు. అమెరికా ఆయుధాలను అమ్మే వ్యాపారులు వ్యాపారమే తప్ప మరేమీ కాదు. ఇవి ఇచ్చేవి తుత్తులుగా ధిక్కరించుకుంటున్నారు.

పాకిస్తాన్‌కుఖాన్‌ఖర్మీలద్వారా ఆయుధాలను సప్లయి చేసినట్లే ఇండియాకు కూడా, మరో దేశం, ద్వారా, టాంకులు, మిస్సైలు విమానాలు పెద్ద ఎత్తున సప్లయి చేస్తామంటూ బేరాలు చేస్తున్నారు.

అటు కాంబోడియా పరిణామాలకు, ఇటు ధిక్కారాలు అమెరికన్‌వర్గాల కదలికలూ సంబంధంలేకపోలేదు. అమెరికాసహాయంతో అధికారాన్ని కైవసం చేసుకోటానికి సిద్ధపడే లిపక్ష కూటమి దేశంలో సిద్ధంగా ఉండనే ఉన్నది.

అలీన విధానానికి దేశ స్వాతంత్ర్యానికి ఏర్పడుతున్న ఈపరిణామ ప్రమాదం దృష్ట్యా ప్రభుత్వంతాత్కాలిక అర్థిక రంగాలలో మరింత దూరదృష్ట్యవహరించాలి. కాని అట్టి దూరదృష్టి నేడు లోపిస్తున్నది.

కార్పొరేషన్ తీర్మానాలు అమలు పెట్టకూడదు

హైద్రాబాదు మున్సిపల్ కమిషనర్‌కు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం

హైద్రాబాదు, ఏప్రిల్ 30

హైద్రాబాదు కార్పొరేషన్ ఇటీవల చేసిన తీర్మానాలను అమలుపెట్టకూడదని రాష్ట్ర ప్రభుత్వం నేడు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించింది.

మే ఒకటవ తేదీనుండి కార్పొరేషన్‌లో ఉద్యోగులుగా వున్న ఆంధ్ర ప్రాంతీయులను స్వాటీలోకి రావివ్వకూడదని. కార్పొరేషన్ సూపరింటెండెంటు వేతనం తగ్గించి అప్పులను అనుమతించకూడదని కార్పొరేషన తీర్మానించిన విషయం పాఠకులకు విదితమే.

కార్పొరేషన్‌లో ఆంధ్రప్రాంత ఉద్యోగులను కొనసాగనివ్వటం కార్పొరేషన్ తీర్మానానికి విరుద్ధమనీ తీర్మానానికి అనుగుణంగా వర్తులు తీసుకోవాలని గత మంగళవారం ఒక తీర్మానం కమిషనర్‌నూ, అకౌంట్స్ ఫైనాన్సు మినహర్‌ను కార్పొరేషన్ ఆదేశించింది. కార్పొరేషన్ తీర్మానాన్ని దృష్టిలో వుంచుకొని దాని తీర్మానాలు పాటించకూడదని రాష్ట్ర ప్రభుత్వం కమిషనర్‌ను ఆదేశించింది.

1955 సంవత్సరపు హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని 130 సెక్షన్ ప్రకారం. ఆంధ్ర ప్రాంత అధికారులను, సూపరింటెండెంటు ఇంజనీరును నియమించ టంజరిగిందనీ,అందుపల్లకార్పొరేషన్‌తీర్మానాలను ఎందుకు సస్పెండుచేయరాదో 15 రోజులలో తెలుపాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్‌ను సంజాయిషీ అడిగింది. తీర్మానాలను అమలు పెట్టడానికి ప్రయత్నించినచో అది అధికారానికి మించిన పని అవుతుందని తెలియ చేసింది.

గవర్నర్‌లకు కేంద్రం ఆదేశాలిచ్చేహక్కులేదు

ఉప రాష్ట్రపతి ప్రకటన

న్యూఢిల్లీ, మే 1

గవర్నర్‌లకు ఆదేశిక సూత్రాలను కేంద్రంఇవ్వటానికి రాజ్యాంగంలో ప్రాథమికా ధారాలులేవని ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్ పథక్ నేడు అన్నారు.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలు గవర్నర్ల పాత్ర వారి హోదా అనే విషయాలపై సదస్సును ఆయన ప్రారంభిస్తూ పై విధంగా చెప్పారు.

"గవర్నర్లు, గవర్నమెంటులోనే తమకు తామే ఆదేశిక సూత్రాలను రూపొందించుకోవాలి తప్ప ఎవరైనా వారికి ఆదేశిక సూత్రాలు యివ్వటమంటే అది రాజ్యాంగాన్ని మింగివేయటం అవుతుంది'అని శ్రీ ఎదక్ అన్నారు.

గవర్నర్ రెండుపాత్రలను నిర్వర్తించాల్సి వుంటుంది. రాష్ట్రానికి రాజ్యాంగ అధినేతగా ఆయన రాష్ట్ర మంత్రిమండలి సలహాలను పాటించాల్సి వుంటుంది అయితే తనస్వంత వివక్షణతో వ్యక్తిగతంగా రాజ్యాంగంక్రింద తన అధికారాలను వినియోగించాల్సిన ఎన్నో అంశాలూ వుంటాయి

రాష్ట్రపతి ఏలాంటిగా మాత్రం గవర్నర్ల అధికారాలు రాజ్యాంగంలో నిర్దేశించబడినాయి.

రాజ్యాంగ ఎన్నికలో గవర్నరుకు తమ స్వయం వివక్షణాధికారం నిర్వహించాల్సి వచ్చినపుడు కూడా వారు తమ వివక్షణ మీదే ఆధారపడతారు తప్ప కేంద్రం గాని, ఇతర ఏ అధికార పోరా గల వ్యక్తి గాని అజమాయిషీ లేకపోతేగాంగానిచుండరాదు ఈ దృష్టిలో ఆలోచించటమే సమంజసమైనదైనట్లయితే కారణం పరిస్థితులలోగవర్నర్ కేంద్రానికి ఏలాంటిగా మాత్రం ఉండటం జరగదు. అని శ్రీ పథక్ అన్నారు.

కేంద్ర రాష్ట్ర సంబంధాలపై దానికి సంబంధించిన వారంతా కలిసి రాజ్యాంగాన్ని అవసరమైన ఎద్దతికో సవరించుకోవాల్సి వుంటుందనిఆయన అన్నారు.

మద్రాసుకు రాష్ట్రపతి ఆగమనం

మద్రాసు, మే 2

రాష్ట్రపతి శ్రీ వి వి గిరి సతీ సమేతంగా రిక్షనుంచి ఒక ప్రత్యేక విమానంలో నేడిక్కడకు చేరుకున్నారు.

విమానాశ్రయంలో శ్రీ గిరికి తమిళనాడు గవర్నర్ శ్రీ ఉజ్జల్‌సింగ్ స్వాగతం పలికారు.

తర్వాత, ఆయన ఆసుపత్రిలో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని కలిసి ఆయన ఆరోగ్యాన్ని గూర్చి వివరాలడిగారు.

రాష్ట్రపతి శ్రీ గిరి రేపక్కడ నుంచి కాసర్‌గోడ్ వెళ్లుతారు. అక్కడ ఆయన మే 7వ తేదీవరకు ఉంది. వివిధ కార్యక్రమాలకు హాజరవుతారు.

నిరక్షరాస్యత పెరుగుదల

న్యూఢిల్లీ, మే 1

ప్రస్తుతం దేశజనాభాలో ప్రతి 5 గురిలోనూ ఇద్దరు నిరక్షరాస్యులున్నారు.

1981 సంవత్సరం నాటికి, ప్రతి నలుగురిలోనూ ఇద్దరు నిరక్షరాస్యులుంటారని అంచనా వేయబడింది. అంటే 1981 నాటికి దేశంలో సరిగ్గా 50 శాతం నిరక్షరాస్యులుంటారన్న మాట

నిరక్ష రాసులసంఖ్య సలాలలోనూ, గ్రామీణప్రాంతాలలోను అధికంగా వుంది.

మొత్తం అక్షరాస్యుల సంఖ్యలో 82.2 శాతం మాధ్యమిక విద్య చదువుకున్న వారున్నారు. మొత్తం విద్యార్థులు జనాభాలో, 1961 లో, స్పెక్టిక్యులేషన్, అంతకంటె ఎక్కువ చదువుకున్నవారు. 83 లక్షల మంది ఉన్నారు. 1951 లో వీరి సంఖ్య 38 లక్షలు మాత్రమే.

వయోజన విద్య జాతీయ బోర్డు నేడిక్కడి నెలవరించిన ప్రకటన ద్వారా ఈ సమాచారం తెలిసింది.

మన విద్యా ప్రణాళికలో వయోజన విద్యకు తగినంత ప్రాముఖ్యం ఇవ్వబడలేదని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

15 సంవత్సరాల కాలంలో (1951-1966) విద్యారంగంపై ఖర్చు నాలుగు రెట్లు పెంచడం జరగగా, వయోజన విద్య, సామాజిక విద్యారంగాలలో ఖర్చు 1½ రెట్లు మాత్రమే పెంచబడింది

నిరక్షరాస్యత నిర్మూలనకోసం ప్రభుత్వం చేసిన ప్రచార కార్యక్రమాలు పూర్తిగా ఫలప్రదం కాలేదని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

నిరక్షరాస్యతా నిర్మూలనకు వయోజన విద్య జాతీయ బోర్డు కొన్ని కొత్త సూత్రాలను కూడా రూపొందించింది.

నిరక్షరాస్యతా నిర్మూలన పథకం ఫలప్రదం కావాలంటే. పరిపాలనా యంత్రాంగం మధ్య, విద్యా సంస్థల మధ్య సహకారం దృఢత్వం నెలకొల్పబడాలనీ, వయోజన విద్య, వయోజన అక్షరాస్యత కార్యక్రమాలపై సరియైన పర్యవేక్షణ, తనిఖీ జరగాలని ఈ బోర్డు సూచించింది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

హోం మంత్రిత్వ శాఖపై యీ రోజు రాజ్యసభలో వర్క్ జరిగిన సందర్భంగా పత్యుణ అటార్నీ జనరల్‌ను విమర్శించాలు.

ప్రపంచ మంతటా మే దినోత్సవాలు

(1వ పేజీ తరువాయి)

పొట్టార్కి, ప్రధాని కొసిగిన్, రక్షణ మంత్రి మార్షల్ గ్రెచ్‌కోలతో సహా పొలిట్‌బ్యూరో సభ్యులు కూర్చున్నారు.

యుద్ధ ప్రమాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటానికి మే దినోత్సవం ప్రకటన అత్యంత ప్రాధాన్యత యిచ్చిందని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

కాంబోడియాలోకి అమెరికా సైన్యాల ప్రవేశించడాన్ని దుర్మార్గమనీ కొత్త చర్యగా టాస్ వార్తాసంస్థ ప్రకటించింది

వియత్నాం, లావోస్ ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను వ్యతిరేకంగా దుర్మార్గమణను విస్తరింపజేశారని టాస్ పేర్కొన్నది

ఇంతేకాదు చైనా ప్రజలు గట్టిగానూ, శాంతియుతంగానూ తమ హక్కులను రక్షించుకుంటారనే విశ్వాసాన్ని వ్యక్తం చేసింది

ఇండోచైనాలో యుద్ధమే ఎరిగిన మా కంటారనే విశ్వాసాన్ని వ్యక్తం చేసింది అమెరికాకు బాధ్యత వహించవలసి ఉంటుందని టాస్ ప్రకటన హెచ్చరించింది.

గత యేడాది మూడిరెట్లనే ఈ సంవత్సరం కూడా మే దినోత్సవాలలో సైనిక విన్యాసాలను మినహాయించారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం 25 వ విజయోత్సవం సందర్భంగా మే 9 న సైనిక విన్యాసం జరుపనున్నదని తెలుస్తున్నది.

రెడ్ స్క్వేర్‌మీదుగా కార్మికులు,కర్షకులు, కార్యాలయ ఉద్యోగులు ఊరేగింపు అంతులేని ప్రవాహంలాగా సాగింది. ప్రదర్శనలు,తమ జరగాలను ఏకాలాలను, ప్లేకార్డులను,ఎర్రటి పుష్పగుచ్ఛాలను చేబూని క్రమశిక్షణతో ఎర్రచతురాన్ని దాటారు. ప్రదర్శనా వార్తా రచనానికి 2 గంటలకు పైగా పట్టింది. ప్రదర్శకులను అభినందిస్తూ సోవియట్ నాయకులు లెనిన్ మ్యూజియంపై నుంచి చేతులను ఊపారు.

చైనాలో

చైనాలో మొట్ట మొదటిసారిగా భూ ఉపగ్రహాన్ని ప్రయోగించిన సందర్భంలో మే దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

'తూర్పు ఎరుపు' అనే మాటా పాటను గానం చేశారు.

ఉత్తర వియత్నాం పిలుపు

ఇండోచైనాలో అమెరికా సామ్రాజ్యవాదం తర్యలను అరికట్టడానికి ప్రపంచ వ్యాపిత తర్య అవసరమని ఉత్తరవియత్నాం పిలుపునిచ్చింది.

పోలెండ్‌లో

పోలెండు రాజధాని వార్సాలో మే దినోత్సవ సభలో పోలిష్ కమ్యూనిస్టుపార్టి నాయకులు గోములాకా మాట్లాడుతూ, కాంబోడియాలో అమెరికా సామ్రాజ్యవాదం నూతన సాయుధ దుర్మార్గమణ జరిపిందని ఖండించగానే మరుగు అమెరికా రాయబారులు సభనుంచి వాకౌట్ చేశారు.

జూరిచ్‌లో స్విస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయంనుంచి స్విస్ జాతీయ పతాకాన్ని వేలాది ప్రదర్శకులు లాగివేసి ముక్కలు ముక్కలు చేసిన అనంతరం అరుణ పతాకాన్ని ఆవిష్కరించి వేశారు. అమెరికా, గ్రీక్ కాన్సులేట్ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు జరిగాయి.

ఫ్రాన్స్

ప్రజా ప్రదర్శనలను అణచడానికి ఉదేశించిన ప్రభుత్వ శాంతి భద్రతల బిల్లుకు వ్యతిరేకంగా ఫ్రాన్స్ దేశమంతటా నిరసన ప్రదర్శనలు జరిగాయి

ఈ సందర్భంగా పారిస్‌లో వందలాది యువప్రదర్శకులు పోలీసులపైన రాళ్లు, కర్రముక్కలు విసిరారు. ప్రదర్శకుల, పోలీసుల మధ్యన గంటసాటు పోరాటం జరిగింది. పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

ఈ సందర్భంగా కొంతమందిపోలీసులు అరెస్టు చేశారు.

"కాంబోడియా నుంచి అమెరికా వైదొలగాలి" అని 6 వేల మంది వామపక్షాలకు చెందిన ప్రదర్శకులు స్టాక్ హోంలో ప్రదర్శన జరిపారు. మరొక 11 వేల మంది స్వీడన్ ప్రజలు ప్రత్యేకమైన ప్రదర్శన జరిపారు.

మంచు, వర్షం కురుస్తుండగా చెకోస్లోవేకియా రాజధాని ప్రాగ్‌లో జరిగిన మే దినోత్సవంలో సంస్కరణవాదులను తీవ్రంగా దుయ్యబట్టారు.

పశ్చిమజర్మనీ

మే దినోత్సవం సందర్భంగా పారిశ్రామిక నగరమైన డోర్ట్‌మండ్‌లో ఉక్కు కార్మికుల ప్రదర్శనకు పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీబ్రాంట్ నాయకత్వం వహించారు.

పశ్చిమ బెర్లిన్‌లో కమ్యూనిస్టు వ్యతిరేక ప్రదర్శనను యీ మధ్యనే జరపలేదు.

ఏథెన్స్‌లో ప్రభుత్వం యేర్పాటుచేసిన సభలో వేలాదిమంది ప్రెడ్‌యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఏథెన్స్‌లో మార్షల్ లా యింకా అమలులోనున్నది.

జపాన్ రాజధాని టోకియో నగరంలో ప్రదర్శన జరిగింది

స్పెయిన్‌లో స్వేచ్ఛా ట్రేడ్‌యూనియన్లు కావాలని, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని కరపత్రాలు ఎంతో ప్రదర్శకులపై పోలీసులు లాఠీఛార్జి జరిపారు.

మనిలాలో స్థానిక పుగాజ్ ఫ్యాక్టరీ కార్మికులకు సానుభూతిగా ప్రదర్శన జరిపిన విద్యార్థులపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. గాలిలోకి కాల్పులు జరిపారు.

ఒక ఫ్యాక్టరీ సమీపాన పెట్రోలుబాంబులు ప్రేలాయి పోలీసులు 6 శాతం పెంచాలని 18 వేల మంది ఫిలిప్పైన్ ప్రదర్శకులు డిమాండ్ చేశారు. కార్మిక నాయకులతో ఫెర్డినాండ్ మార్కోస్ చర్చలు జరిపారు.

అల్జీరియా

అల్జీరియాలో జరిగిన మే దినోత్సవాలలో పాలస్తీనా ప్రజలకు సంఘీభావాన్ని ప్రదర్శించారు.

టెహరాన్‌లో పాలస్తీనా ప్రతినిధి నోద్యమాన్ని హర్షించారు.

ఇజ్రాయిల్ వాహనాలను పిరియాపాల్ పార్టీ నాయకులు అబ్దుల్ హమీద్ నిరసనగా లండన్‌లోని విద్యార్థులు మే దినోత్సవాన్ని జరిపారు.

దమనకాండకు వ్యతిరేకమైన ప్రదర్శనగా లండన్‌లోని విద్యార్థులు మే దినోత్సవాన్ని జరిపారు.

ప్రపంచ కార్మికుల సంక్షేమానికై ప్రార్థనలు జరపవలసిందిగా పోప్‌పాల్ పిలుపునిచ్చారు.

విల్సన్ సందేశం

జాత్యహంకారానికి, జాత్యహంకార ఎదుర్కొనుటకు తన పార్టీ వ్యతిరేకమని బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ మే దినోత్సవ సందేశంలో తెలిపారు.

గ్రీస్

15 వేలమంది కార్మికులు ప్రభావితమైన ప్రదర్శన జరిపారు. ప్రదర్శన అనంతరం జరిగిన సభలో గుయానా ప్రధాని బోర్డన్ జగ్గన్ మాట్లాడుతూ, కార్మికుల ఆర్థిక స్వాతంత్ర్యానికి కార్మికోద్యమం పనికం చేయాలని అన్నారు.

బర్మా

బర్మా విప్లవ ప్రభుత్వ వివాదానికి, సోషలిస్టు కార్యక్రమానికి తమ తోడ్పాటును వ్యక్తీకరించడానికి నే దీక్షకడ జరిగిన మే దినోత్సవ సభకు 2 లక్షల మందికిపైగా ప్రజలు హాజరయ్యారు.

సభకు ముందున నగర వీధులలో మండే ఎండలో ఊరేగింపులు జరిగాయి

సభలో ఎదుర్కొన్న నాయకులు ప్రసంగించారు. జనరల్ నెవిన్ సందేశాన్ని సభలో చదివారు.

విప్లవ ప్రభుత్వం నాశించిన విధానాలను ప్రదర్శించే ప్లేకార్డులను, బోర్డులను నగర వీధులలో కట్టివేశారు.

సింహళం

దేశంలో తలెత్తుతున్న బలాన్ని విరూపించుకోవాలని సింహళ ప్రభుత్వపక్ష పార్టియైన యునైటెడ్ నేషనల్ పార్టీకూడా ఈ ఎడాది మే దినోత్సవాలను జరిపింది.

ప్రతి సంవత్సరం మూడిరిగానే వామపక్ష ఐక్యసంఘం మే దినోత్సవాన్ని పెద్దఎత్తున జరిపింది ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీమతి సిరిమావో బండారు నాయకే, లంక సమసమాజ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ నాయకులు ప్రసంగించారు.

చైనా అనుకూల కమ్యూనిస్టుపార్టీ మరొక ప్రదర్శనను ప్రత్యేకంగా నిర్వహించింది.

పాకిస్తాన్‌లో

పాకిస్తాన్‌లో పలుప్రాంతాలలో మే దినోత్సవ వేడుకలు జరిగినట్లు వాకర్తేడియో తెలిపింది

లాహోర్, కరాచీ, ఢాకా, నారాయణగంజ్ తదితర నగరాలలో విద్యార్థులు, కార్మికులు ఊరేగింపులు జరిపారు.

అమలాపురంలో విద్యుత్ ఉద్యోగుల నిరశన

అమలాపురం, మే 2

